



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబర్ 23, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## మోదీయే ప్రధాన ప్రచారకుడు!

### గుజరాత్‌లో ప్రధాని సుడిగాలి పర్యటనలు



గుజరాత్‌లో ఏడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీయే ప్రధాన ప్రచారకుడిగా రంగంలోకి దిగారు. 182 నియోజకవర్గాలు ఉన్న రాష్ట్రంలో ఒక్కో సీటులో ఏ విధంగా గెలవాలన్న వ్యూహం కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తుండగా, బీజేపీకి అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మార్చే బాధ్యతను మోదీ చేపట్టారు. ఆయన రాష్ట్రంలోని వల్సాడ్, సోమనాథ్, అమ్రేలీల్లో 8 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఒక్క సోమవారం నాడే ఆయన మూడు ర్యాలీల్లో పాల్గొన్నారు. ప్రచార ఘట్టం పూర్తయ్యేలోపు మోదీ మరో 30 ర్యాలీలు, రోడ్ షోల్లో పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి. మోదీ తర్వాత ప్రధానంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న అమిత్ షా కూడా రాష్ట్రమంతటా సుడిగాలిగా తిరుగుతున్నారు. ఈ ఇద్దరి తర్వాత ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గుజరాత్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచారు.



# మల్లారెడ్డికి ఐటీ బెడద

## మంత్రి ఇళ్లు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో సోదాలు

- 50 బృందాలతో ఏకకాలంలో మెరుపు దాడులు
- కుమారులు, అల్లుడు, సన్నిహితుల ఇళ్లలోనూ
- మల్లారెడ్డి ఇంట్లో లాకర్లను తెరిచిన అధికారులు
- రూ.4 కోట్ల నగదు, కీలక పత్రాలు స్వాధీనం!
- టర్కీలో విహారయాత్రలో ఉన్న అల్లుడు, కుమార్తె
- మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాసంలో నగదు స్వాధీనం!
- వ్యాపార భాగస్వామి నర్సింహయాదవ్ ఇంట్లో,
- క్రాంతి బ్యాంక్ చైర్మన్ నివాసంలోనూ తనిఖీలు
- గత మూడేళ్లలో కొనుగోలు చేసిన ఆస్తులు,
- మెడికల్ కాలేజీల బ్యాంకు లావాదేవీల పరిశీలన
- మంత్రి మల్లారెడ్డి ఇంట్లో నేడు కూడా సోదాలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి ఆదాయ పన్ను(ఐటీ) శాఖ సెగ తగిలింది. ఐటీ అధికారులు మంగళవారం మల్లారెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లు, సంస్థలపై మెరుపుదాడులు చేశారు. మల్లారెడ్డి కుమారులు మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితోపాటు సోదరులు, బంధువులు, సన్నిహితుల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.**

ఏకంగా 50 బృందాలుగా విడిపోయి మల్లారెడ్డికి చెందిన 14 విద్యాసంస్థల్లో తెల్లవారుజాము నుంచే తనిఖీలు చేపట్టారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల బ్యాంకు లావాదేవీలను పరిశీలించారు ఈ తనిఖీల్లో వేర్వేరు చోట్ల దాదాపు రూ.4 కోట్ల నగదును, ఐటీ రిటర్నులు, పన్ను చెల్లింపులకు సంబంధించిన సీడీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ సోదాలు

- మిగతా 2వ పేజీలో

## ఆవేశంలో హత్య చేశా!



- 2లో

- శ్రద్ధ హత్యపై కోర్టులో చెప్పిన అఫ్తాబ్
- దానర్థం నేరాంగీకారం కాదు: నిందితుడి న్యాయవాది
- పోలీసు కస్టడీ పొడిగింపు..
- సత్యశోధన పరీక్షకు అనుమతి

## విమానాల్లో ఇరుముడికి అనుమతి



- 2లో

- క్యాబిన్ బ్యాగేజీలో తీసుకెళ్లొచ్చు..
- మకరవిళక్కు పూజల వరకు అనుమతించిన బీసీఏఎస్
- భక్తుల రద్దీ దృష్ట్యా శబరిమల ఆలయ వేళల్లో మార్పులు

## ఐదో విడత పాదయాత్రకు సిద్ధమైన బండి సంజయ్



- 2లో



### జననేతకు జిల్లా వ్యాప్తంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిల మెట్ల శ్రీహరి దంపతుల పెళ్లిరోజు శు భాకాంక్షలతో జిల్లా వ్యాప్తంగా గ్రామ సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు శ్రీహరికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అభిమానులు కార్యకర్తలు కేకులు కట్ చేస్తూ బాణాసంచాలు తెలుస్తూ ఘనంగా శికిలమెట్ల శ్రీహరి పెళ్లి రోజు శు భాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.

### రాష్ట్రంలో భారీగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం

#### సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ చేపట్టిన వ్యవసాయ సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం భారీ స్థాయిలో సుమారు110 శాతం పెరగడం గమనార్హం అని అన్నారు 2014-15 లో 34,95 లక్షల ఎకరాలకు పెరిగినట్లు ఆర్బీఐ వెల్లడించింది అని ఈ విధంగా ఏడేళ్లలో ఏకంగా. 43,74 లక్షల ఎకరాలు పెరగడం గమనార్హం దీంతో ఒరిస్సాగు విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం 13వ స్థానం నుంచి మూడో స్థానానికి ఎదిగిందని పేర్కొన్నారు

## మీ కుటుంబ అవినీతిని వదిలే ప్రసక్తే లేదు : బండి సంజయ్

- నీ కుట్రలను తిప్పికొడ్తం: బండి సంజయ్
- బీఎల్ సంతోష్‌కు మీ లెక్క ఆస్తుల్లేవు.. విదేశాల్లో పెట్టుబడుల్లేవు..
- ఎవడో కోన్ కిస్కా చెప్పాడని కేసులు పెట్టి అవమానిస్తావా?
- బీజేపీ శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో ఫైర్



హైదరాబాద్ : "కేసీఆర్.. ఇక నీతో యుద్ధానికి సిద్ధం. నీ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడ్తం. నీ గడీల పాలనను బద్దలు కొడ్తం. నీ కుటుంబ అవినీతిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హెచ్చరించారు. రాష్ట్రంలో పేదల కోసం పని చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని.. తెలంగాణ సమాజాన్ని కాపాడుకుంటామని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుపు బీజేపీదేనని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన.. బోర్డు తిప్పేసిన, దివాళా తీసిన ఫైనాన్స్ సంస్థలా ఉందని ఫైర్ అయ్యారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే మరో 5 లక్షల కోట్ల అప్పు ఖాయమని, తెలంగాణ చేతికి చిప్ప తథ్యమని చెప్పారు. హైదరాబాద్ శివారులోని శామీర్ పేటలో ఆదివారం ప్రారంభమైన బీజేపీ మూడు రోజుల శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. తర్వాత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో పలు రాజకీయ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి బండి సంజయ్ ముగింపు ఉపన్యాసం చేశారు. "దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అంతమైపోయింది. ఇక కమ్యూనిస్టులు తమ సిద్ధాంతాన్ని కేసీఆర్ కాళ్ల దగ్గర పెట్టారు. ఈ పార్టీలన్నీ ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తున్నాయి. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీజేపీ గెలుపును ఆపలేరు. కేంద్రంలో బీజేపీ సర్కార్‌కు ఢోకా లేదు. అందుకే రాష్ట్రంలోనూ బీజేపీ పవర్‌లోకి వస్తే డబుల్ ఇంజిన్ సర్కార్ తో అభివృద్ధి వేగవంతం అవుతుంది" అని బండి సంజయ్ చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్య, వైద్యం, పేదలకు ఇండ్లు, రైతుకు పంట నష్టపరిహారం వంటి హామీలను పక్కాగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేసే ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని రద్దు చేయబోమని, మరింత మెరుగ్గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

#### రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

"కేసీఆర్.. ఏం తప్పు చేశారని బీఎల్ సంతోష్ వంటి ప్రచారక్‌లను వేధిస్తున్నావ్? ఆయనకు మీ లెక్క ఆస్తిపాస్తుల్లేవు.. విదేశాల్లో మీలెక్క పెట్టుబడుల్లేవు.. బ్యాంకు ఖాతాల్లేవు.. ఎవడో కోన్ కిస్కా చెప్పారని కేసులు పెట్టి అవమానిస్తావా? నీ రాజకీయ లబ్ధి కోసం.. ప్రజల దృష్టిని మళ్లించేందుకు చివరకు బీజేపీలోని ప్రచారక్ వ్యవస్థనే కించపరుస్తావా? అసలు నువ్వు మనిషివేనా? ఖబడ్దార్! నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అంటూ సంజయ్ ఫైర్ అయ్యారు. దేశ ప్రజలే కుటుంబంగా భావిస్తున్న ప్రధానిపై.. దేశం, ధర్మం కోసం కుటుంబాల్లేకుండా సేవ చేస్తున్న ప్రచారక్ లపై కేసీఆర్ అనుచిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు.



### ఆలేరు ప్రజలు బీర్ల ఆయిలయ్య వైపే

#### రాజకీయ విశ్లేషకుల స్పందన

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని సమస్యలను. తెలుసుకుంటూ ప్రతి సమస్య పైన ప్రభుత్వంతో పోరాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలని ఆదుకుంటూ బిర్ల ఫౌండేషన్ తో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలేరు ప్రజల మన్ననలను పొందిన బిర్ల ఆయిలయ్య వైపే ఆలేరు ప్రజలు అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు

## బేషరతుగా గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పాలి

### టిపిసిసి సభ్యులు బీర్ల అయిలయ్య

- 3లో



# ఆవేశంలో హత్య చేశా!

ఆవేశంలో తన ప్రియురాలు శ్రద్ధా వాకర్‌ను హత్య చేసినట్లు నిందితుడు అఫ్తాబ్ పూనావాలా మంగళవారం కోర్టుకు తెలిపాడు. ఢిల్లీలో శ్రద్ధను 35 ముక్కలుగా నరికి హత్య చేయడం సంచలనమైన విషయం తెలిసిందే. మంగళవారం నిందితుడి పోలీసు కస్టడీని పొడిగించే విషయమై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు అరవింద్ శుక్లా ముందు విచారణ జరిగింది. "జరిగిందేదో ఆవేశంలో ఆకస్మికంగా జరిగింది" అంటూ అఫ్తాబ్ చెప్పాడు. అనంతరం అతడి తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది అవినాశ్ కుమార్ దీనిపై మీడియాకు వివరణ ఇచ్చారు. ఆవేశంలో జరిగిందని చెప్పినంత మాత్రాన తానే హత్య చేశానంటూ అంగీకరించినట్టు కాదని తెలిపారు. ఆవేశంలో జరిగింది అంటే అతన్ని ఎవరో రెచ్చగొట్టి ఉండడం, మూడో వ్యక్తి ప్రమేయం ఉండవచ్చన్న అర్థాలను కూడా చెప్పుకోవచ్చని అన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావంతో చేసినట్టు కూడా కాదని చెప్పారు. ఈ నేరం జరిగినట్టు అతడు పూర్తిగా తిరస్కరించలేదని కూడా అన్నారు. అఫ్తాబ్ తల్లిదండ్రులను కలుసుకోడానికి కోర్టు అంగీకరించిందని తెలిపారు. మరోవైపు పోలీసు కస్టడీని మరో నాలుగు రోజులపాటు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. హత్యకు వినియోగించిన ఆయు?ధం, శరీరంలోని ఇతర భాగాలు లభించాల్సి ఉన్న దృష్ట్యా కస్టడీని పొడిగించాలన్న దర్యాప్తు అధికారి వినతిని ఆమోదించింది. శరీర భాగాలు వేసిన చెరువు, ఇతర ప్లాన్‌కు చెందిన చిత్తుకాగితాలు నిందితుని ఇంట్లో దొరికాయని, విచారణలో ఇవి ఉపయోగపడవచ్చని చెప్పారు. నిందితునిపై దాడి చేస్తామంటూ కొన్ని మత సంఘాలు, సంఘ వ్యతిరేక శక్తులు హెచ్చరిస్తున్నాయని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. దాంతో సాకేత్ కోర్టు కాంప్లెక్స్‌లోని లాకప‌లో సురక్షితంగా ఉంచి అక్కడే విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. మరోవైపు అఫ్తాబ్‌కు సత్య శోధన పరీక్ష నిర్వహించడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. నిందితుడు సహకరించడం లేదని, తప్పుదోవపట్టిస్తున్నాడని పోలీసులు చెప్పడంతో ఈ పరీక్ష నిర్వహణకు అంగీకరించారు. కాగా, ఈ కేసు సీబీఐకి అప్పగించాలని దాఖలైన 'పిల్'ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

# నీళ్లున్నా.. ఇవ్వలేరా..?

**సాగు చేసిన పంటలు పరిస్థితి ఏమిటి.. ప్రభుత్వ వైఫల్యంపై కేశవ్ మండిపాటు**

శ్రీశైలం జలాశయంలో నీళ్లు ఉన్నా హంద్రీనీవా కాలువ కింద పంటలకు నీళ్లివ్వలేని దుస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని నింబగల్లు గ్రామంలో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో నీళ్లు ఉన్నా ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కరువు సమయంలో కూడా హంద్రీనీవా కాలువ ద్వారా రెండు పంటలకు నీళ్లు ఇచ్చామన్నారు. డిసెంబరు నెలాఖరు కల్లా కాలువకు నీళ్లు ఆపే స్తామని అధికారులు చెప్పడం దారుణమన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన మిరప రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైం దన్నారు. పంటలకు చీడపరుగులు ఆశించినా మందులను సరఫరా చేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. టీడీపీ హయాంలో రైతులకు ఉచితంగా మోనోక్రోటోపాస్ సరఫరా చేశామన్నారు. పంటలకు తెగుళ్లు ఆశించి రైతులు నష్టపోతున్నా అధికారులు గ్రామాల్లో పర్యటించిన దాఖలాలేవన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ. 7 వేలు భరోసా పురుగుమందులకు కూడా రావడం లేదన్నారు. రైతులకు భరోసా ఎక్కడుందని ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో ఏపీ ఐడీసీమాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మండల కన్వీనర్ విజయ్ భాస్కర్, టీడీపీ నాయకుడు తిమ్మప్ప, సిద్ధప్ప, నేలపాటి బాబు, శ్రీకాంత తదితరులు పాల్గొన్నారు.



# విమానాల్లో ఇరుముడికి అనుమతి

అయ్యప్ప భక్తులకు శుభవార్త! మండల దీక్షను పూర్తిచేసుకుని, ఇరుముడితో శబరిమలకు వెళ్లే భక్తులకు విమానాశ్రయాల్లో సెక్యూరిటీ తనిఖీల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) పరిష్కారాన్ని చూపింది. ఈ మేరకు బీసీఏఎస్ డైరెక్టర్ జనరల్ జుల్ఫికర్ హసన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెలలో జారీ చేసిన నిషేధాజ్ఞల జాబితాలో కొబ్బరికాయలను కూడా చేర్చారు. దీంతో ఇరుముడిలో నెయ్యి నింపిన టెంకాయలను తీసుకువెళ్లేందుకు సెక్యూరిటీ ఇబ్బందులు ఎదురయ్యేవి. టెంకాయను తీసేయాలని సీఐఎస్ఎఫ్ అధికారులు తేల్చిచెప్పడంతో భక్తులు మనస్తాపం చెందారు. ఈ విషయంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ), ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ), పౌర విమానయాన శాఖకు భక్తుల నుంచి ఫిర్యాదుల పరంపర కొనసాగింది. ఈ నేపథ్యంలో బీసీఏఎస్ డీజీ ఇరుముడిని క్యాబిన్‌లోకి అనుమతిస్తూ సడలింపులిచ్చారు. ఈ ఉత్తర్వులు మకర విళక్కు సీజన్ (జనవరి 20) వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. కాగా, భక్తుల ఇబ్బందులను కాకినాడకు చెందిన బీజేపీ నేత బెంగళూరు ఎయిర్‌పోర్టు సీఈవోకు తెలియజేయడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

### అయ్యప్ప దర్శన వేళలు మార్పు

కొవిడ్ కారణంగా గత రెండేళ్లుగా పరిమిత స్లాట్లతో భక్తులను అయ్యప్ప దర్శనానికి అనుమతించిన ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ) అధికారులు ఈ సీజన్ (మండల పూజ, మకరవిళక్కు)కు ఆ నిబంధనలను సడలించారు. గతంలో తెల్లవారు జామున 3 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి అర్ధరాత్రి వరకు దర్శనాలను అనుమతించేవారు. రద్దీ నేపథ్యంలో సాయంత్రం దర్శనాలను మధ్యాహ్నం 3 గంటల నుంచి అనుమతిస్తారు.

# మల్లారెడ్డికి ఐటీ సెగ

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం ప్రారంభమై రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. మల్లారెడ్డికి 38 ఇంజనీరింగ్ కాలేజీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీతోపాటు పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్న నేపథ్యంలో.. వాటి కొనుగోలుకు సంబంధించిన వివరాలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మల్లారెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, బంధువులు గత మూడేళ్లలో కొనుగోలు చేసిన భూములు, ఆస్తులు, వాటికి డబ్బును ఎక్కడెక్కడి నుంచి చెల్లించారు? అన్న విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేవరయాంజాల్, శామీర్‌పేట, జవహర్‌నగర్, మేడ్చల్, ఘట్‌కేసర్, కీసరలో మల్లారెడ్డి కుటుంబానికి లెక్కకు మించిన ఆస్తులు ఉన్నట్లు చెబుతుంటారు. ఇక మల్లారెడ్డి మెడికల్ కాలేజీల్లో సీట్ల కేటాయింపులోనూ అవకతవకలు చోటుచేసుకున్నట్లు, చాలా సీట్లను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీల బ్యాంకు లావాదేవీలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

### తెల్లవారేసరికి ఇళ్ల ముందు అధికారులు..

తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ బలగాలను వెంటబెట్టుకొని ఐటీ బృందాలు వాహనాల్లో బోయినపల్లిలోని సౌజన్యకాలనీకి చేరుకున్నాయి. వీరిలో ఓ బృందం సౌజన్య కాలనీలోని మంత్రి మల్లారెడ్డి అల్లుడు, ఎంఎల్‌ఆర్, ఎంఎల్‌ఆర్ఐటీ, ఐఏఆర్ఈ విద్యాలయాలతోపాటు అరుంధతి ఆస్పత్రి అధినేత అయిన మర్రి రాజశేఖర్‌రెడ్డి ఇంటి బయట వేచి ఉన్నారు. మరో బృందం జయనగర్ కాలనీలోని మంత్రి మల్లారెడ్డి ఇంటి వద్దకు చేరుకుని వేచి ఉన్నారు. ఇంకో బృందం మల్లారెడ్డి స్నేహితుడు నర్సింహ యాదవ్ ఇంటి వద్దకు చేరుకున్నారు. సరిగ్గా 5:45 గంటలకు వారంతా ఒకేసారి ఆయా ఇళ్లలోకి వెళ్లారు. వెళుతూనే గేట్లను మూసివేసి ఇళ్లలో ఉన్నవారందరి సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని సోదాలు ప్రారంభించారు.

### టర్కీ యాత్రలో కూతురు-అల్లుడు..

మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి తన సతీమణితో కలిసి టర్కీలో విహారయాత్రలో ఉన్నారు. దీంతో ఐటీ అధికారులు వాచ్‌మన్ సహాయంతో తలుపులు తెరిపించి ఇంట్లోకి ప్రవేశించారు. రాజశేఖర్‌రెడ్డి కూతురు శ్రేయారెడ్డితోపాటు ఆయన తండ్రి, ఎంఎల్‌ఆర్ విద్యాలయాల ఫౌండర్ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, తల్లి అరుంధతి ఇంట్లో ఉన్నారు. కాగా, వారి విద్యాసంస్థల్లో సోదాల కోసం



అధికారులు లక్ష్మణ్‌రెడ్డిని వెంట తీసుకెళ్లగా, నివాసంలో శ్రేయారెడ్డి సమక్షంలో సోదాలు నిర్వహించి ఆమెను ప్రశ్నించారు. నివాసంలోని పై అంతస్తులో ఉన్న ఓ గదిలో పెద్దమొత్తంలో నగదుతోపాటు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు కొంపల్లి మునిసిపాలిటీలోని ఫామ్‌మెడోస్ విల్లా 169లో నివాసముంటున్న మల్లారెడ్డి పెద్ద కుమారుడు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీఆర్ఎస్ ఇన్‌చార్జి, మల్లారెడ్డి విద్యాలయాల డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, జయభేరి రన్‌వే వెనుక భాగంలో నివాసం ఉంటున్న మల్లారెడ్డి మెడికల్ కాలేజీల డైరెక్టర్, మల్లారెడ్డి చిన్నకుమారుడు భద్రారెడ్డితోపాటు జీడిమెట్ల భీమా ఫిడ్జ్‌లో అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న వారి బంధువు త్రిశూల్‌రెడ్డి ఇళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. త్రిశూల్‌రెడ్డి ఇంట్లో రూ.2 కోట్ల నగదును వారు సీజ్ చేసినట్లు సమాచారం. మల్లారెడ్డి మరో బంధువు, బొబ్బిలి ఎంపేర్ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న సంతోషరెడ్డి.. ఐటీ దాడుల సమాచారం తెలుసుకొని తన ఇంటి తలుపులు వేసుకున్నారు. అధికారులు ఉదయం 6గంటల నుంచి వేచిచూసినా తలుపు తీయకపోవడంతో మధ్యాహ్నం తలుపులను పగులగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో కుటుంబసభ్యులు తలుపులు తీశారు.

### మల్లారెడ్డి తమ్ముడి నివాసంలో..

మంత్రి మల్లారెడ్డి తమ్ముడు, సీఎంఆర్ విద్యాలయాల అధిపతి గోపాల్‌రెడ్డి నివాసంలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో గోపాల్‌రెడ్డి ఇంట్లో కొంత నగదుతోపాటు విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మరోవైపు మల్లారెడ్డి స్నేహితుడు, వ్యాపార భాగస్వామి అయిన సెయింట్ మార్టిన్స్ విద్యాలయాల సెక్రటరీ నర్సింహయాదవ్ నివాసంలో కూడా ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అయితే వారు తన ఇంటికి వస్తారని ముందే ఊహించిన నర్సింహయాదవ్ అంతకుముందే బయటకు వెళ్లిపోయారు.

### కాలేజీల్లో విస్తృత తనిఖీలు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీ, కండ్లకోయ పరిధిలోని సీఎంఆర్ గ్రూపునకు చెందిన పలు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఐటీ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. వేర్వేరు వాహనాల్లో నాలుగు బృందాలుగా వచ్చిన అధికారులు.. సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస‌లతో పాటు మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీల వద్ద సీఆర్పీఎఫ్ బలగాలను మోహరించారు. విద్యార్థులు మాత్రం యథావిధిగా కళాశాలలకు వెళ్లారు. మరోవైపు మల్లారెడ్డి విద్యాలయాల ప్రిన్సిపాళ్ల ఇళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. మల్లారెడ్డి కళాశాలకు చెందిన లావాదేవీలు బాలానగర్‌లోని క్రాంతి బ్యాంకులో పెద్ద ఎత్తున జరిగినట్లు తెలుసుకున్న ఐటీ అధికారులు.. రాజు కాలనీలో నివాసముండే ఆ బ్యాంకు చైర్మన్ రాజేశ్వర్‌రావు నివాసంలోనూ సోదాలు నిర్వహించారు.

# ఫారెస్ట్ రేంజర్‌పై దాడి అమానుష ఘటన

**ప్రభుత్వ ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలి**

**తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘం డిమాండ్**



హైదరాబాద్,వార్త మిర్రర్ : భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబోడులో ప్లాంటేషన్ మొక్కలను నరుకుతుండగా అడ్డుకున్న ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాస్ రావు పై గుత్తి కోయల (వలస ఆదివాసులు) కత్తులతో దాడి చెయ్యగా తీవ్రంగా గాయపడ్డ రేంజర్ శ్రీనివాస్ రావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఈ అమనుష చర్యపై విచారం వ్యక్తపరిచారు. అలాగే ఈ అమానుష దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మునుముందు ఇలాంటి దాడులు జరగకుండా ముఖ్యమంత్రిగారితో చర్చించి అధికారులకు తగిన రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. టిజివో అధ్యక్షురాలు వి. మమత, ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ తదితర టిజివో సంఘ నాయకులు ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులు మరియు అధికారులపై ఇలాంటి దాడులు జరిగితే వారి ఆత్మస్థైర్యం దెబ్బతింటుందన్నారు. కావున ఇలాంటి చర్యలు మరొకసారి జరగకుండా బాద్యులపై కఠినచర్యలు తీసుకోవాలని టిజివో నాయకులు కోరడమైనది. శ్రీనివాస్ రావు మృతి చెందడం దురదృష్టకరం, వారి ఆత్మకు శాంతి కలగలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి కీ ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించి వారి కుంటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా జీవితకాలం జీతభత్యాలు ప్రకటించి, ఈ అమానుష దాడికి పాల్పడవారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటనను ఖండించినవారిలో టిజివో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్. బి. కృష్ణాయాదవ్, నగరశాఖ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, స్టేట్ ఫారెస్ట్ డిపార్టమెంట్ అధికారులు రాజారమణారెడ్డి, జోజో, విజయనందరావు, లావణ్య, గోపి, చంద్రశేఖర్ గౌడ్, జాన్ తదితరులు ఉన్నారు.

# నగర ప్రజలకు ఉప్పు ముప్పు

**రోజుకు 8-13 గ్రాముల వినియోగం.. పెరిగిన గుండె జబ్బులు, రక్తపోటు**

**ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడి.. నిత్యం 2.2 గ్రాముల ఉప్పే మేలు**




వంటల్లో అన్నేసి చూడు.. నన్నేసి చూడు అంటుందట ఉప్పు! ఉప్పుకు ఉన్న ప్రాధాన్యం అదే. కూరల్లో ఏది తక్కువైనా తింటామే తప్ప, ఉప్పు లేకపోతే ఎవరికీ ముద్ద దిగదు. మోతాదుకు మించి ఉప్పు తీసుకోవటంతో రక్తపోటు, గుండె జబ్బుల బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది. దేశంలో మెట్రో నగరాల్లోనే ఉప్పు వినియోగం భారీగా పెరుగుతున్నట్టు జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) అధ్యయనాల్లో తేలింది. ఎన్ఐఎన్ ప్రమాణాల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 2.2 గ్రాముల(టేబుల్ స్పూన్) ఉప్పు తీసుకొంటే ఉత్తమం. కానీ మెట్రో నగరాలైన ముంబై, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నైలో 8-13 గ్రాముల ఉప్పు రోజువారీగా తీసుకుంటున్నారని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఫుడ్, అగ్రికల్చర్ నివేదిక తేల్చింది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లోనే లవణ వినియోగం ఏటా 1-2.5 శాతం పెరుగుతున్నట్టు వెల్లడైంది. ఢిల్లీలో 14.13 గ్రాములు, ముంబై లో 10.21గ్రాములు, కోల్‌కతాలో 9.81గ్రాములు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో 9.38గ్రాముల ఉప్పును నిత్యం వినియోగిస్తున్నారు. ఉప్పు వినియోగం పెరగడానికి జంక్ ఫుడ్, బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్, సూప్స్‌ను కారణంగా గుర్తించారు. ఏటా దేశంలో 55-58 లక్షల టన్నుల ఉప్పు వినియోగిస్తున్నారని గణాంకాలు చెప్తున్నాయి. సగటున రోజుకు 4.5-5 గ్రాముల సోడియం శరీరంలోకి చేరుతుండటంతో గుండె జబ్బులు, రక్తపోటు, యూరినరీ ఇన్‌ఫెక్షన్లు, హైపర్ టెన్షన్ వంటి రుగ్మతల బారినపడుతున్న వారి సంఖ్య 10-15 శాతం పెరుగుతున్నట్టుగా నివేదికలు పేర్కొంటున్నాయి. వైద్యారోగ్య, పోషకాహార నిపుణుల సూచన ప్రకారం శరీరానికి పోటాషియం, సోడియం కీలకం. వీటిపైనే గుండె పనితీరు ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయల ద్వారా సరిపడినంత పోటాషియం శరీరానికి అందుతున్నా, ఎక్కువ మొత్తంలో సోడియం పేరుకుపోతున్నది. రోజువారీగా ఆహారంలో సోడి యం పరిమాణం తగ్గిస్తే దేశంలో నమోదవుతున్న గుండె జబ్బు మరణాలను 10 శాతం తగ్గించడానికి వీలుంటుందని తేలింది. అకాల మరణాలను 25 శాతం తగ్గించవచ్చు. ఫిన్లాం డ్, జపాన్ దేశాల్లో మూడు దశాబ్దాలుగా సోడి యం వినియోగాన్ని 30 శాతం తగ్గించడంతో కార్డియోవాస్క్యులర్ జబ్బులు 75 శాతం తగ్గినట్టు గుర్తించారు.

# రోజా అధికారదర్పం.. 'లేపాక్షి'కి లాక్!

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా అధికార దర్పం ప్రదర్శించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీసత్యసాయి జిల్లాలోని లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి ఆలయ సందర్శనలో ఓవరాక్షన్ చేశారన్న విమర్శలు భక్తుల నుంచి వినిపించాయి. మంగళవారం మంత్రి రోజా.. లేపాక్షి ఆలయ దర్శనానికి వచ్చారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోకి మంత్రితోపాటు జనం కూడా వెళ్లారు. దీంతో మంత్రికి కోపం వచ్చింది. తాను వచ్చింది గుడి చూడటానికా.. జనాన్ని చూడటానికా అని పోలీసులపై చిర్రుబుర్రులాడారు. దీంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రధాన ద్వారాన్ని పది నిముషాల పాటు మూసేశారు. సంప్రదాయం మేరకు ప్రధాన ద్వారాన్ని ఉదయం 6.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు తెరిచిఉంచాలి. గ్రహణ సమయాల్లో తప్ప.. మధ్యలో ఆలయ ద్వారాన్ని మూయరాదు. అలాంటిది మంత్రి సేవలో ఆలయ సంప్రదాయాన్ని తుంగలో తొక్కి ప్రధాన ద్వారాన్ని మూసేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వచ్చారని ఇలా చేయడం సబబు కాదంటూ పోలీసులు, దేవదాయ శాఖపై మండిపడ్డారు. మూలవిరాట్ దర్శనానికి సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల వరకు భక్తులను అనుమతించలేదు. మంత్రి ఆగ్రహించడంతో ఆలయం వద్ద ఉన్నవారిని కూడా పోలీసులు తరిమేశారు. మీడియాను సైతం అనుమతించలేదు. ఆలయ ద్వారం మూసేయడంతో లోపల మంత్రి ఫొటోలకు ఫోజులిచ్చుకుంటూ గడిపారు. అంతేకాదు, వైసీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులను కూడా అనుమతించలేదు. అధికారుల తీరుపై వారు కూడా మండిపడ్డారు. గంటల తరబడి బయట వేచి ఉన్న భక్తులు.. మంత్రితీరుపై అసహనం వ్యక్తం చేశారు.

## బేషరతుగా గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పాలి

### టి పి సి సి సభ్యులు బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం గొల్ల కురుమల పై చేసిన వాక్యాలను ఖండీచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వాళ్ళు ఓపిక పట్టలే,ఫ్రీగా పైసలు వస్తున్నాయని, అనడంపై !మనం కష్టపడి ఖర్చు పెడితే వస్థలేవని,కేసీఆర్ ఫ్రీగా ఇస్తుండు కబట్టి ఓపిక పట్టలే అనే మాటలు గొల్ల కురుమలు ఆత్మస్థైర్యంన్నీ దెబ్బ తినేలాగా చేసిందని అన్నారు..గొల్ల కురుమల నిజాయితీ ఏంటో తెలుసన్న కేసిఆర్ మునుగోడు ఎలక్షన్స్ అయిపోగానే మళ్ళీ మాట మార్చారని అన్నారు...గోర్లు పంపిణీ చేస్తే కమిషన్లు ఎక్కువగా అవుతున్నాయని,నగదుబదిలీ చేస్తా అన్న కేసీఆర్ ఇప్పుడు మాట మార్చి మోసం చేసారని అన్నారు.ఫ్రీగా వస్తుంది అని చెపుతున్న ఎగ్గే మల్లేశం అది కేసీఆర్ ఇంట్లో నుండి ఇవ్వటం లేదని అది తెలంగాణ ప్రభుత్వం పెట్టిన పథకామని తెలిపారు. అలాంటి పథకం రావాలి అంటే ప్రజలు కట్టిన టాక్స్ లతో ఇస్తున్నారని గాని ఫ్రీ గా వస్తుందని ఎలా మాట్లాడుతావ్ అని మండిపడ్డారు.వెంటేనే బేషరతుగా గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పాలని నువు అధ్యక్షుడిగా ఉండి వేంటనే గొల్ల కురుమలకు నగదు బదిలీ అయ్యేట్టు చూడాలని టీపీసీసీ మేంబర్–ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య హెచ్చరించారు.



## పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కలిసిన తాజ్పూర్ టిఆర్ఎస్ నేతలు

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునీ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తాజ్పూర్ గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చాలని తాజ్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్ టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్. మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ పాల్గొన్నారు



## సగర యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్

### పెద్ద బుదుల సతీష్ సాగర

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ సగర సంఘం యువజన ఆధ్వర్యంలో యువజన కీలక సభ్యుల సమావేశం ఏర్పాటుచేసి. రాష్ట్ర వ్యాప్తంగా సగర యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్ మహేందర్ సాగర్ సందుపట్ల సాయి గణేష్ పాల్గొన్నారు

## స్టేట్ లెవెల్ సిల్వర్ మెడల్ సాధించిన మర్క తేజ సాగర్

### శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర సగర సంఘం



యాదాద్రి వార్త మిర్రర్ : వెయిట్ లిఫ్టింగ్ 67 కేజీల స్టేట్ లెవెల్ సిల్వర్ మెడల్ సాధించిన మర్క్ తేజ సాగర్ రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ అభినందించారు

## రాష్ట్రంలో భారీగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం

### సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : సీఎం కేసీఆర్ చేపట్టిన వ్యవసాయ సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం భారీ స్థాయిలో సుమారు110 శాతం పెరగడం గమనార్హం అని అన్నారు 2014-15 లో 34,95 లక్షల ఎకరాలకు పెరిగినట్లు ఆర్బిఐ వెల్లడించింది అని ఈ విధంగా ఏడేళ్లలో ఏకంగా. 43,74 లక్షల ఎకరాలు పెరగడం గమనార్హం దీంతో ఒరిస్సాగు విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం 13వ స్థానం నుంచి మూడో స్థానానికి ఎదిగిందని పేర్కొన్నారు



## జననేతకు జిల్లా వ్యాప్తంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిల మెట్ల శ్రీహరి దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలతో జిల్లా వ్యాప్తంగా గ్రామ సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు శ్రీహరికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అభిమానులు కార్యకర్తలు కేకులు కట్ చేస్తూ బాణాసంచాలు తెలుస్తూ ఘనంగా శికిలమెట్ల శ్రీహరి పెళ్లి రోజు శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.

# చిన్నమెట్పల్లిలో సురభి నవీన్‌కుమార్ పర్యటన

కోరుట్ల వార్త మిర్రర్,22 : కోరుట్ల నియోజకవర్గం చిన్న మెట్పల్లి గ్రామంలో పంచిరి విజయ్ ఎంపిటిసి. ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పర్యటించారు. పర్యటనలొ చిన్న మెట్టుపల్లి కి చెందిన చాకలి నాయకులు లక్ష్మి మరియూ బేతి రవిప్రసాద్ ఇంటిలో దొంగలు పడటం తో అట్టి కుటుంబాలని పరామర్శించారు తదానంతరం స్థానికా ప్రభుత్వా పాఠశాలకు వెళ్లి అక్కడ స్కావేంజర్ మరియూ మధ్యాన్నం బోజనం వంట చేసే వాళ్ళ సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. కార్యకర్తల ఇంటీకి వెళ్లి కార్య కర్తల యోగా క్షేమల గురించి అడిగి తెలిసు కున్నరు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు పంది గంగాధార్, ఎదురుగట్లా చక్రపాణి,



నరయ్య, ప్రసాద్,తుక్కారం,అంజయ్య ,రూథుక్, జగన్, అశోక్, వినయ్,రాజేందర్,రాజు,రంజుత్ మరియు తదితరులు ఉన్నారు

## ఆలేరు ప్రజలు బీర్ల ఆయిలయ్య వైపే

### రాజకీయ విశ్లేషకుల స్పందన



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని సమస్యలను. తెలుసుకుంటూ ప్రతి సమస్య పైన ప్రభుత్వంతో పోరాడుతూ ఆపద లో ఉన్న నిరుపేద కుటుంబాలని ఆదుకుంటూ బిర్ల ఫౌండేషన్ తో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలేరు ప్రజల మన్ననలను పొందిన బిర్ల ఆయిలయ్య వైపే ఆలేరు ప్రజలు అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు



## సందడిగా కార్తీక మాస వనభోజనాలు

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : కార్తీక మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ మల్లన్న గుడిలో మంగళవారం కార్తీక వనభోజనాల కార్యక్రమం సందడిగా సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10 హెూమ గుండాలతో రుద్రహెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టిఆర్ఎస్ కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డిఈ లౌక్య, ఎఈ దివ్య జ్యోతి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్




హుజూర్ నగర్ నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ నందు మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ పరీక్షను నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవడానికి ఇలాంటి పరీక్షలు దోహదపడతాయని, అనంతరం మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్, ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు హుజూర్ నగర్, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారు. వీరందరికీ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ చేతులమీదుగా మేమేంటో లు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల హుజూర్ నగర్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్, చెకుముకి జిల్లా కార్యదర్శి మరియు కన్వీనర్ కలకుంట్ల సైదులు, మండలంలోని వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలోని 7 వ వార్డు కు చెందిన,ఎలాంటి ఆదరణ లేని,ఉన్న ఇల్లు కూడా గత నెలలో కురిసిన వర్షాలకు, ఇల్లు కూడా కూలిపోవడం జరిగింది అందువలన ఆరుబయట వంట వార్పు చేసుకుంటూ, జీవనం కోన సాగిస్తున్నటువంటి గుండమల్ల సాయిలు ను చూసి,మానవతా దృక్పథంతో, నిత్యవసర సరుకులు 50,%స్త్ర% బియ్యము, కూరగాయలు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్, పూసల భాస్కర్,యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, మిఠాయిపల్లి రమేష్, జంతుక కిరణ్, పాల్గొన్నారు

# సమగ్ర చేపల పెంపకం లాభదాయకం



హుజూర్ నగర్ నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలో మంగళవారం నాడు కేవీకే గడ్డిపల్లి లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔస్థాహిక యువత కు జాతీయ మ స్త్య అభివృద్ధి మండలి మరియు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్ట మ్ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణ లో భాగంగా సమీకృత చేపల పెంపకం పద్ధతులపై అవగాహనా కల్పించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుపోషణ మొదలగు ఇతర పంటలను చేపల పెంపకం తో అనుసంధానం చేయడాన్ని సమీకృత చేపల పెంపకం అని అంటారని తెలియజేసారు. చేపల పెంప కంను ఇతర పంటలను అనుసంధానం చేయడం వలన పరిమిత భూమి నీటి వనరులలో ఏక కాలంలో బహుళ ఆదాయం పొందవచ్చు నని అన్నారు. పశు పోషణ లో వచ్చే వ్య ర్థా లను / విసర్జి తాలను చేపల పెంపకం లో వినియోగించుకొని పెంపకం ఖర్చును తగ్గించుకోవచ్చునని తెలియజేసారు. ఈ విధానంలో సహజ వనరులను సమర్థవంతగా వినియోగించుకోవచ్చునని అదనపు ఆదాయం పొండటానికి వీలుంటు ద ని అన్నారు. రైతులు తమకున్న వనరులను వినియోగించుకొని చేపలు ం కోళ్లు, చేపలుం బాతులు, చేపలు ం పశువులు, చేపలు ం పందులు, చేపలు ం వరి, చేపలు ం హార్టికల్చర్ మొదలగు పెంపకాలను చేపట్టి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పొందవచ్చునని తెలియజేసారు. తదుపరి ఈ శిక్షణ లో చేపల చెరువుల నిర్మాణం , వివిధ రకాల చెరువుల నిర్మాణం తూముల ఏర్పాటు మొదలగు అంశాల గురించి కెవికె ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. లవకుమార్ వివరించారు. ఈ శిక్షణలో వెంకటేశ్వర్లు, లచ్చ య్యా, భద్రాచలం, శ్రీకాంత్, రవికుమార్ , శ్రవణ్, రాజేష్ , గిరి, దుర్గ, జ్యోతి, సుమ, మమత, నిర్మల, ఉష తో పాటు 30 మంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం రాజ్యంగ రథయాత్రనీ ప్రారంభించిన ప్రజాసేవకుడు పాపిశెట్టి రాము



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో రథయాత్రను ప్రారంభించాడం జరిగింది ఈ కార్యక్రమంలో పాపిశేట్టి రాము, జాతర కోఆర్డినేటర్ జి.సుధాకర్, టి ఎస్ జె ఏ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము తిరుపతి, కుర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌరిగె వెంకటయ్య, ఎక్స్ ఎంపీపీ రఘురాములు, మిన్నళ్ల డెవిడ్, డప్పు మహేష్, బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్, కోప్పు పుల్లయ్య, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఎమ్మార్పీఎస్ పులికంప మైసయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు వంకెశ్వం భీమయ్య, చారికొండ జంగయ్య మాజీ సర్పంచ్ డీలార్, కె.జి శంకర్, యం.డి కుద్దుస్, కలకొండ రాములు, చింతలపల్లి సర్పంచ్ కోప్పు యాదయ్య, నాగళ్ల జంగయ్య చాకలి, నల్లచేర్వు రాములు, చుక్కపుర్ పర్సింహ్మా, కృష్ణయ్య, కానుగుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు తేది: 26 నవంబర్ 2022 న శనివారం రోజు, ఉదయం:10.30 లకు స్థలం: టి ఎస్ పి ఎస్ ఎఫ్ భవన్, విద్యానగర్, కల్వకుర్తి వక్తలు ప్రజా కవి గోరటి వెంకన్న ఎమ్మెల్సీ కేంద్ర సాహిత్య అవర్డు గ్రహీత స్కైలాబ్ బాబు కె.వి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి జె. ఉపేందర్ సి ఐ. ఆమనగల్లు సర్కిల్ పోలీసు ఎ.పి మల్లయ్య అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ దాస్ రామ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు నల్లబాబు జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక అధ్యక్షులు తోకల సంజివ్ బుద్ధిస్ట్ శ్రీనివాస్ బహుదుర్ బి ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ వెంకట్ దాస్ ఓయూ హైదరాబాద్ ప్రొఫెసర్ ధర్మయ్య ఓయూ హైదరాబాద్ రాజ్యాంగం గురించి ప్రజలకు అవగాహణ కల్పించడానికి ఈ నెల 19.వ తేది న ఆమనగల్లులో ప్రచారం రథం. ప్రారంభించబడును ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల, వెల్దండ, చారకోండ, వంగుర్, మిడ్జిల్ మండలల విద్యార్థులు, యువజన, మహిళ, కార్మిక, కుల, ప్రజా సంఘాలు నాయకులు ఉద్యోగ, ఉపాద్యయులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు, రైతులు, ప్రజలు అందరూ నవంబర్ 26.న రాజ్యాంగ దినం సదస్సు కల్వకుర్తి యు టి ఎఫ్ భవనంలో నిర్వహించబడును. ఇంకా ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి అందరు ఈ యొక్క సభకు హాజరు కాగలరు రాజ్యాంగాన్ని అమలుపర్చుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం బహుజన ఉద్యమ వందనాలతో జైభీమ్ లు కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కె.వి.పి.ఎస్ అంబేద్కర్ ఫూలే జ్ఞాన గ్రంథాలయ కమిటి అంబేద్కర్ పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర కమిటీ, జి సుధాకర్ జాతర/గ్రంథాలయం రాష్ట్ర కోఆర్డినేటర్

## రైతు బీమా చెక్కు అందజేత

తుర్కయాంజల్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభ్యున్నతికి టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని రంగా రెడ్డి జిల్లా రైతు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్యలు అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామానికి చెందిన మేకం ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారు. ఆయన భార్య సూరమ్మకు మంగళవారం వంగేటి లక్ష్మారెడ్డి, కొత్త కురుమ సత్తయ్య చేతుల మీదుగా రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి, స్థానిక ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడి లక్ష్మారెడ్డి, మున్సిపాలిటీ మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కందల బల్దేవ్ రెడ్డి,గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రభు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో కోరుట్ల సేవాదళ్ యువకుల రక్తదానం



కోరుట్ల వార్త మిర్రర్ 22 : కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో రుద్రంగి గ్రామానికి చెందిన వనిత (33) అనే మహిళకు శస్త్ర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా వెంటనే స్పందించిన కోరుట్ల సేవాదళ్ సభ్యుడు ఎండీ షారుక్ ఖాదర్ ఆటో స్టోర్ యజమాని తన ఏ పాజిటివ్ రక్తాన్ని అందించారు.. అలాగే తిరుమల హాస్పిటల్ లో వీణ (33) అనే పేషెంట్‌కి O పాజిటివ్ 2 యూనిట్లు అవసరం అని తెలుపగా కోరుట్ల సేవాదళ్ సభ్యుడు దమ్మ ప్రశాంత్ మరియు హాస్పిటల్ మేనేజ్మెంట్ రత్నాకర్ లు తమ రక్తాన్ని అందించారు. అత్యవసర సమయంలో రక్తాన్ని దానం చేసిన సభ్యులను కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు, టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు ,రోగి బంధువులు మరియు హాస్పిటల్ సిబ్బంది అభినందించారు.



## కల్వకుర్తిలో గ్యార్మీ షరీఫ్ లో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : కల్వకుర్తి పట్టణంలో గ్యార్మీ షరీఫ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పట్టణంలోని ముస్లిం యువకుల ఆధ్వర్యంలో గ్యార్మీ పండుగ సందర్భంగా మహబూబ్ సుభాని దర్గాలో చాదర్ సమర్పించారు, ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కులమతలకు అతీతంగా ప్రతిఒక్కరు కలసి మెలసి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, బాల్ రెడ్డి నిర్వాహకులు సాలమ్ బిన్ అమర్,మసూద్ బిన్ అబ్దుల్లా, జుబేర్, హసన్, అజర్, మజ్జు,అఖిల్, గౌస్,రమిస్, ఇసా, ఖయీమ్, రంజిత్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,గణేష్,హసన్,షఫీ,శేఖర్,శివకృష్ణ, తదితరులు హాజరయ్యారు.



## గుర్లకుంట చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే జయపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని గుర్లకుంటా చెరువులో చేపపిల్లలని వదలడం జరిగింది సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 100% రాయితీపై ఉచిత చేప పిల్లలు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ టి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి కుటుంబం కి అండగా ఉంటుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ నాయక్ పి ఏ సీ ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ రైతు అధ్యక్షులు వీరయ్య సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి సర్పంచులు సాయిలు హరిచంద్ నాయక్ ఉపసర్పంచ్ రామకృష్ణ రావిచెడ్ ఎంపిటిసి గోపాల్ రావిచెడు ఉపసర్పంచ్ వెంకటేష్ టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సర్వేష్ చందోజి భాస్కర్ రెడ్డి లింగం తదితరులు పాల్గొన్నారు

## వైద్యం కోసం ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాకు చెందిన అనిత అనే పేదింటిరాలు జీవనోపాధి కోసం కూలీ పనికి వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో రోడ్ పై వెళ్తున్న ధ్వి చక్ర వాహనం అనితను రోడ్ ప్రమాదానికి గురి చేసింది హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అనిత కు తన ఫౌండేషన్ సభ్యుడు పోచమ్మ గడ్డ సర్పంచ్ పంతుల నాయక్ ద్వారా 5000 రూపాయలు తక్షణ సహాయం కింద అందచేయడం జరిగింది



## సిసి రోడ్లు ప్రారంభిస్తున్న జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మంగళపల్లి గ్రామపంచాయతీ లోని చెన్నకేశవ కాలనీలో జడ్పిటిసి నిధుల నుండి మంజూరు అయిన రెండు లక్షల నలభై వేల రూపాయలతో సిసి రోడ్లు పనులను సర్పంచ్ నరసింహ రెడ్డితో కలిసి సీసీ రోడ్ పనులను ప్రారంభించిన జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అమనగల్ జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ గారుతెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా రోడ్లకి ఆరోగ్యానికి విద్య కి ప్రాధాన్యత ఇస్తుందని జెడ్పిటిసి చెప్పడం జరిగింది.అదేవిధంగా ప్రముఖ చిత్రకారుడు రూపం వెంకరెడ్డికి తెలంగాణ రాష్ట్ర చిత్ర కళ ఫౌండేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పూలమాల శాలువలతో మండల ప్రజల తరఫున జడ్పిటిసి సన్మానించడం జరిగింది.ఉప సర్పంచ్ సాయి,వెంకటరెడ్డి మురళి,వెంకటేష్,రాములు దండుగుల బాలు, సంపంగి వెంకటేష్,గండికోట శంకర్, జంగయ్య,విజయ్ బాలరాజ్,కుమార్,నరేందర్ అశోక్,తల్లుజు రామకృష్ణ ఉప్పల రాములు యాదవ్,గుత్తి బాలస్వామి,వడ్డే వెంకటేష్, పూసల భాస్కర్,లండం యాదయ్య, విటాయి పల్లి రమేష్,రమేష్ నాయక్, మద్దూరి ఆనంద్,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ ఎంపీపీ ఇల్లును కూల్చి మిగతా వాటిని కూల్చకపోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది

**మున్సిపల్ కమిషనర్ ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా మున్సిపల్ ఆస్తులు కాపాడాలి**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్,సిడిఎంప హైదరాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు, ఫిర్యాదు చేసిన ఎంపీ**



సూర్యాపేట నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్నటువంటి అక్రమ నిర్మాణాలు కబ్జాలపై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా తీసుకున్న చర్యలలో సర్వేనెంబర్ 204 లో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ నిర్మాణం చేసినటువంటి ఒక్క కట్టడాన్ని కూల్చివేసి దానిని ఆనుకొని ఉన్న కుంట సైదులు అనే వ్యక్తి చేసిన అక్రమ నిర్మాణాన్ని వదిలేసి మిగతా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పార్లమెంట్ సభ్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్, సిడిఎంఏ హైదరాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు, హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి 2022 నవంబర్ 19న ఫిర్యాదు ఫిర్యాదు చేయడం జరిగింది అట్టి ఫిర్యాదులు మున్సిపల్ కమిషనర్ ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా మున్సిపల్ ఆస్తులు కాపాడాలని కోరుకుంటూ మున్సిపాలిటీలోని మూడవ పరిధిలో డిటిసిపి లే అవుట్ రిజిస్ట్రేషన్ తో ఉన్న స్థలంలోని పాలకవర్గ తీర్మానం తో పార్కు కొరకు కేటాయించిన స్థలాన్ని కాకి శ్రీధర్ అనే వ్యక్తి ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకు వచ్చిన తరువాత కూడా నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందని అట్టి నిర్మాణం పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సర్వే నెంబర్ 449/ ఏ లో సుమారు 3000 గజాలు వీ పి ఆర్ వెంచర్ కి మరియు సర్వేనెంబర్ 207, 208, 209,211,212 ఓపెన్ జిమ్ స్థలం 5500 గజాలు 26 పద్మశాలి భవనం పక్కన 2400 గజాలకు ఎటువంటి లక్షణా లేకపోవడంతో ఆక్రమణకు గురవుతున్నాయని తక్షణమే ఆర్టిస్త్రాలలో నిర్మాణంలో ఉన్న కట్టడాలను కూల్చివేసి లేఅవుట్ స్థలాలకు ఫెన్సింగ్ చుట్టూ కొలతల బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా హానిక మున్సిపల్ కౌన్సిలర్లు అభ్యర్థిస్తున్నారన్నారు నాటి నుండి నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అట్టి ఫెన్సింగ్ ఏర్పాట్లకు మున్సిపల్ నందు నిధులు లేవు అని కారణం చూపుతో హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమణకు గురవుతున్న పలు లేఅవుట్ స్థలాలను కాపాడడంలో తమరు జోక్యం చేసుకోవాల్సిందిగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం



కోరుట్ల వార్త మిర్రర్ 22 : కోరుట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 42,04,872 రూపాయల విలువగల 42 కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు 7,60,000 రూపాయల విలువగల 22 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేద కుటుంబాల్లో ఆనందం నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి ఓ పెద్ద కొడుకులా మారిన కేసీఆర్ ఎన్నో పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పథకాలను అమలు చేస్తున్నారని, పుట్టిన పాప నుంచి కాటికి కాలు చాచే పండు ముసలి వరకు ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో మరెన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డం మీది పవన్,మరియు వార్డ్ నెంబర్,కౌన్సిలర్లు,ఎంపీపీ, జడ్పిటిసి, మండల ఎంపిటిసి , సర్పంచులు , మండల కో ఆప్షన్ మెంబర్, టిఆర్ఎస్ , కార్యకర్తలు , నాయకులు, లబ్ధిదారులు మరియు మహిళలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి: సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వట్టిమర్తిలో అర్ధాంతరంగా నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణ పనులు చేపట్టిన అవి అర్ధాంతరంగా నిలిచిపోవడం విచారకరమని విమర్శించారు. పేదల ఇండ్ల ఇండ్ల స్థలాల కోసం ఏడు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి పట్టాలిచ్చిన ఇప్పటివరకు పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే రాజకీయాల కతీతంగా పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీల రాజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, నాయకులు బూరుగు విజయకుమార్ ,నర్రా బిక్షం రెడ్డి వివిధ ప్రజా సంఘాల నాయకులు దశరథ, శివలింగం ,జాల యాదగిరి, సిరిపంగి లక్ష్మమ్మ, శ్యామల లక్ష్మి, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష దీపోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ గ్రౌండ్లో ఎస్ కే ఎన్ కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో ఈరోజు వంగ మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమ పవిత్రమైన కార్తీక మాసంలో శివుడిని పూజించే అదృష్టం ఇక్కడికి వచ్చిన భక్తులందరికీ కలగడం సంతోషంగా ఉందని అన్నారు. హిందూ మహా పండితులైనటువంటి వక్తలు ఈ వేదిక ద్వారా దైవ విశిష్టత సాంప్రదాయాలను చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు

## ప్రమాద స్థలంలో బీసీ నాయకుడి తక్షణ స్పందన.. ఆసుపత్రికి హుటాహుటిన బాధితురాలి తరలింపు



రంగారెడ్డి వార్త మిర్రర్ : హనుమకొండ జిల్లా దామెర మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో కేర్ ఫార్మసీ కాలేజీ ఎదురుగా బైక్ (TS 28 M 2000) పై నుండి సుధ అనే యువతి అకస్మాత్తుగా కిందపడి స్పృహ కోల్పోయిన తరుణంలో అప్పుడే పరకాలలో ఒక పబ్లిక్ సమావేశానికి హాజరయ్యి వరంగల్ కు తిరిగి వస్తున్న బీసీ రాజ్యాధికార సమితి నాయకులు దాసు సురేశ్ హుటాహుటిన అంబులెన్సు , పోలీసు వారికి సమాచారం అందజేసి మొబైల్ ద్వారా డాక్టర్ సహాయం తీసుకొని స్థానికుల సహాయంతో సుధకు ప్రధమ చికిత్స అందజేయడం జరిగింది .. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సై హరి ప్రియ సహాయంతో బాధితురాలిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగింది.. ప్రమాద గ్రస్థురాలు సుధ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దాసు సురేశ్ తెలియజేసారు.. అంబులెన్సు రావడానికి అరగంట పట్టిందని ,108 సేవలలో వేగం పెంచాలని ప్రభుత్వానికి దాసు సురేశ్ విజ్ఞప్తి చేశారు..



## సంకల్ప ఒకేషనల్ కాలేజీలో ఉద్యోగమేళా

కోరుట్ల వార్త మిర్రర్,22 : మెట్పల్లి పట్టణంలోని సంకల్ప ఒకేషనల్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు బిజెపి సీనియర్ యువ నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ ఆధ్వర్యంలో ఉద్యోగమేల కార్యక్రమం చేశారు. అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు కంపెనీలలో ఇంటర్వ్యూలో పాల్గొని ఆయా కంపెనీ అధికార బృందంచే ఇంటర్వ్యూలు చేసి పలువురు విద్యార్థి విద్యార్థులను సెలెక్ట్ చేశారు. అనంతరం బిజెపి పార్టీ సీనియర్ యువ నాయకులు పూదారి నిశాంత్ కార్తికేయ మాట్లాడుతూ ఐసిఐసిఐ హెచ్ డి ఎఫ్ సి డెక్సోనా పట్మెట్ లైట్ బ్యాంకులు మరియు టాటా అమెజాన్ బజాజ్ బిపిఓ లావా వంటి కంపెనీలో విద్యార్థిని విద్యార్థులు ఇంటర్వ్యూ ఆయా అధికారుల ఆధ్వర్యంలో చేశారని,ఇటువంటి ఉద్యోగం మేళ లో వెయ్యనుండి 1100 మంది పైగా యువతీ యువకులు ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థులకు మేలు జరుగుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమం కోరుట్ల నియోజకవర్గంలో తాను ముందుండి నిర్వహించడం జరుగుతుందని దీని ద్వారా మన నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వారి కుటుంబము సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సుదర్శన్, తోపారపు నాగయ్య, ఆర్మూర్ రంజిత్. గాజంగి జయకృష్ణ, వంగరి జితేంద్రనాథ్, మిట్టపల్లి సాయి ,గుంటుకగంగాధర్, విష్ణువర్ధన్, వినోద్, శివరాత్రి శంకర్ పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

హుజూర్ నగర్ నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గరిడేపల్లి మండల కమిటీని మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు రావుల రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా రావుల వెంకన్న(మనం), అధ్యక్షులుగా కొలిపాక జగదీష్(వెలుగు), కార్యదర్శిగా ఎల్లావుల వెంకటేష్(నవ తెలంగాణ), కోశాధికారిగా ఆదిమల్ల గోపి(జన గొంతుక),ఉపాధ్యక్షులుగా సంద్ర శివ(దిశ), కడారి వెంకటేశ్వర్లు(సూర్య), సహాయ కార్యదర్శులుగా గణపురం విజయ్(జనంసాక్షి), కొత్త అశోక్(నవభూమి), ప్రచార కార్యదర్శులుగా జక్కుల శ్రీనివాస్(తెలంగాణ కేసరి)లను ఎన్నుకున్నారు.లి ఈ సందర్భంగా టీ డబ్ల్యుజెఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి టిడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికి కృషి చేస్తుందన్నారు. ఈనెల 27వ తారీఖున జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోని ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించే సమావేశానికి జర్నలిస్టులు అందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. కొత్త కమిటీ నియామకం పట్ల డివిజన్, జిల్లా కార్యవర్గానికి కొత్త కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో సిపిఎం నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి కమిటీ సభ్యులు మద్ది లింగయ్య మృతి



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం సిపిఎం నాయకులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్ది లింగయ్య(56) మృతి చెందడం పార్టీ కి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సిఐటీయు నాయకులు నారబోయ్న శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడం వల్ల చికిత్స పొందుతూ మరణించటం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. లింగయ్య మృతి కి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లింగయ్య అంత్యక్రియలు చిట్యాల లో బుధవారం నాడు జరుగుతాయని తెలిపారు.



## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని మహేశ్వర నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గత కొన్ని రోజుల క్రితం డి మనోహర్ యాక్సిడెంట్ తో కాలు విరిగి తలకు బలమైన గాయం కావడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్నందున మనోహర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా 2లక్షల రూపాయల ఎల్ఓసి ని మంత్రి వారి కుటుంబ సబ్యులకు అందజేశారు వారి కుటుంబ సభ్యులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన్న కార్పొరేటర్ సుజాత నాయక్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈరోజు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ లో నివాసం ఉంటున్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేరంగుల కృష్ణ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధి బాధపడుతున్న విషయం తెలుసుకొని వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ .సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు పార్టీకి మీలాంటి సీనియర్ నాయకుల సేవలు ఎంతో అవసరమని మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## సరూర్ నగర్ పరిధిలో రేపు ఫ్రీ హెల్త్ క్యాంప్

సరూర్ నగర్, వార్త మిర్రర్, నవంబర్ 22: భగవాన్ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాల సందర్భంగా... ఈ నెల 23న సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లోని శ్రీ రామాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బాసర దేవాలయ డైరెక్టర్ గండె రాజ్ కుమార్ గుప్తా తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## మున్సిపాలిటీ లే అవుట్ స్థలాలను కాపాడాలి

హుజూర్ నగర్ నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మున్సిపాలిటీకి నాటి గ్రామపంచాయతీ నుంచి సంక్రమించిన లేఅవుట్ స్థలాలను కాపాడవలసిన మున్సిపల్ అధికారులు వాటిని పట్టించుకోకుండా అట్టి లే అవుట్ స్థలాలకే మున్సిపల్ పర్మిషన్లు మంజూరు చేస్తున్నారని పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ శాఖ ఆర్డి ఎంఓ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకేసిందని కుక్కలు పందులు స్వర విహారం చేస్తున్నాయని కనీసం వార్డులలో కంప చెట్లను కూడా తొలగించే పరిస్థితి లేదని కుక్కలు పందులు నివారణకు కూడా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని మిషన్ భగీరథ పథకంలో మంచిగా ఉన్న సిసి రోడ్లను త్రవ్వి భగీరథ కనెక్షన్లు ఇచ్చి తవ్విన రోడ్లను మాత్రం ప్యాచ్ వర్క్ లు మున్సిపాలిటీలో నేటి వరకు పూర్తి చేయలేదన్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త మన్సూర్ అలీ,మురళి డిమాండ్ చేశారు

# సమసమాజా నిర్మాణం కోసం కార్తీకమాస సహపంక్తి భోజనం చేసిన దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి

**నేను నా కులం అని కాదు..మన అందరిది ఒకటే కులం**

**వచ్చే 2030 వరకు అన్ని కులాల వారు కలిసి ఒకే చోట కార్తీకమాస సహపంక్తి భోజనం చేయాలి**

**కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్లే ప్రతి ఒక్కరు బట్ట సంచి వెంట తీసుకెళ్లాలి**

**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**వర్షాకాలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటలి**

**రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నందు పర్యావరణ పరిరక్షణ విషయంలో ఒక గొప్ప మార్పు చూస్తాము**




ఈ రోజు గుర్రంగుడా సంజీవని వనం నందు జాగృతి అభ్యుదయ సంఘం ఎల్.బి.నగర్ నియోజకవర్గ పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ భావన శ్రీనివాస్ సభ అధ్యక్షతన గౌరవ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సమ సమాజ నిర్మాణం కోసం కార్తీకమాస కులాంతర సహపంక్తి వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య ఎవరి కులాలకు సంబంధించిన వన భోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ అన్ని కులాలకు సంబంధించిన వారు ఒకేచోట భోజనం చేయాలన్నదే నా ఆశయం అని తెలిపారు. ప్రతి జీవికీ జీవనాధారం ప్రకృతి ఈ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. గ్లోబల్ వార్మింగ్ అడవుల నరికివేత గాలి కాలుష్యం ప్లాస్టిక్ వంటివి పర్యావరణనికి ప్రధాన కారణం.వాతావరణంలో వచ్చే మార్పులు ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు సునామీలు అగ్ని పర్వతాలు బద్దలవడం ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల మానవాళిపై పేను ప్రభావం పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో సానుకూల మార్పుకు రైతులు విద్యార్థులు ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు హరిత భవిష్యత్ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సకల జీవరాశులు మానవ మనుగడ సాగించడానికి పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యం. ప్రజల్లో అవగాహన పెంచి ప్రతి గ్రామంలో చెట్లు నాటాలి.పొల్యూషన్,గ్లోబల్ వార్మింగ్ తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి. రోడ్ల వెంబడి పొలం గట్ల మీద ఖాళీ ప్రదేశాలలో కాలనీల యందు విరివిగా మొక్కలు నాటాలి.వాహనాల వాడకాన్ని తగ్గించాలి అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తమ వంతు విధిగా తమ తమ కాలనీల యందు ఇంకుడు గుంతలు,మొక్కలు నాటలాని పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలి. రాబోయే రోజుల్లో పర్యావరణ కాలుష్యం ఎక్కువ అవుతోంది అని ఎవరు మాస్కులు పెట్టుకునే పరిస్థితి రావొద్దు. అనంతరం కార్యక్రమనికి వచ్చిన వివిధ కుల బాంధవులతో దేవిరెడ్డి సుదీర్ రెడ్డి అరిటాకుల్లో భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు జిట్టా రాజశేఖర్ రెడ్డి కొప్పుల విఠల్ రెడ్డి సాగర్ రెడ్డి భవాని ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు వెంకటేష్ గౌడ్తులసి శ్రీనివాస్ పలు డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,శ్రీశైలం యాదవ్ చిరంజీవి మహేష్ యాదవ్ సత్యంచారి వరప్రసాద్ రెడ్డి రాజిరెడ్డి మరియు సభ్యులు రంగానంద్ యాదా రామలింగేశ్వర రావు గోపాల్ దాస్ రాము జ్యోతి కోటేశ్వరరావు మూర్తి,గాంధీ శ్యామల దేవి కోమలి లక్ష్మణ రావు సీతారామ శర్మ, వనం రాజేందర్ సత్యనారాయణ శివ పలువురు మాజీ డివిజన్ అధ్యక్షులు నాయకులు పలువురు కులసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే సహకార సంఘాల లక్ష్యం

### ఉమ్మడి జిల్లా సీఈఓ లక్ష్మయ్య

### ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 22/11 : తెలకపల్లి రైతుల అభివృద్దే సహకార సంఘాల లక్ష్యమని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీఈఓ లక్ష్మయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తెలకపల్లిలో సహకార సంఘం అధ్యక్షులు ధ్యాసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతన రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు డిసిసిబి నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రైతులకు, చిన్న చిన్న వ్యాపారులకు సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నామని వాటిని సద్వినియం చేసుకోవాలని కోరారు. సహకార సంఘాలలో రైతులకు రుణాలను అందించడంతోపాటు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా కృషిచేసి సహకార సంఘాల స్వయంఅభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రైతుల పిల్లల విదేశీ చదువులకు 25 లక్షల వరకు రుణాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే డిసిసిబి ద్వారా హౌస్ రుణాలు కూడా ఇస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిసిసిబి బ్యాంకు ద్వారా ఖాతాదారులకు డిజిటల్ సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ డి భాస్కర్ రెడ్డి, డిసిసిబి నాగర్ కర్నూల్ మేనేజర్ సత్య ప్రకాష్ రెడ్డి , ఫీల్డ్ ఆఫీసర్ బాలరాజు ,సహకార సంఘం తెలకపల్లి సీఈవో ధర్మవీర్ , సహకార సంఘ వైస్ చైర్మన్ ఎం యాదయ్య ,కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, గారు ,అచ్చుతా రెడ్డి గారు శ్రీనివాస గౌడ్ గారు కృష్ణారెడ్డి , ఉషన్న , రేణుకమ్మ , వి రాజ మహేందర్ రెడ్డి,లింగస్వామి, మరియు మండల రైతులు, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## శిలాఫలకాలపైనే మన బస్తీ మన బడి

### పనుల ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ పాఠశాలలు




మిర్యాలగూడ వార్త మిర్రర్ : భారత విద్యార్థి పేడరేషన్, కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మనబస్తీ, మన బడి ప్రణాళిక శిలాఫలకలకే పరిమితమైంది. తప్ప ఏఒక్క ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. పాఠశాలలు మన బస్తీ- మన బడి, ప్రణాళికలో ఎంపిక చేసిన ఏ ఒక్క పాఠశాలలో తట్టెడు మట్టి ఎత్తలేదని అన్నారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు అనేక ఆశలతో ప్రభుత్వ పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు అనేక సమస్యలతో స్వాగతం పలికాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభం కాకముందు కే మన బస్తీ మన బడి ప్రణాళికా బడ్జెట్లో నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాల్సింది. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా దున్నపోతు మీద వాన కురిసినట్టు గా ఉందన్నారు .తక్షణమే మన బస్తీ మన బడి ప్రణాళికా కింద ఎంపిక చేయబడిన ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత పాటించాలని డిమాండ్ చేయడం జరిగినది . ఈ పాఠశాల లో కనిసం విద్యార్థినీ లకు కనీసం బాతురూమ్ లు లేని పరిస్థితి కావునా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది .కావునా తక్షణమే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బాత్రూంలో బీర్ బాటిళ్లు అదే విధంగా అక్కడ ఉన్న కొంతమంది యువకులు గంజాయి, సిగరెట్లు తాగుతున్నారని అన్నారు. పోలీసు అధికారులు వారిపై చర్య తీసుకోవాలని , లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తరుణ్, ఉపేందర్ ,పవన్, స్వామి, ఈశ్వర్, రేణుక ,మౌనిక, మల్లేశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజంతోనే మెరుగైన సమాజం

### ఎంపీడీవో చెన్నమ్మ, ఎంఈఓ చంద్రుడు




నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 22/11 : మండల కేంద్రంలోని గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన జర్నలిజం పై అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాటం నుండి నేటి తెలంగాణ ఉద్యమ వరకు జర్నలిస్టులు పోషించిన పాత్ర ఎంతో గొప్పది అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ శ్రేయసు కోసం పనిచేయడం జర్నలిజం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఎంతో చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఎంతోమంది సోషల్ మీడియాను ఉపయోగించుకొని విద్యా, ఉపాధి రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు జర్నలిజం పట్ల అవగాహన కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. వారితోపాటు సి ఎల్ ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజా మహేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, చంద్రకళ, రామకృష్ణ, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అల్లా ఆశీస్సులు కేసీఆర్ ప్రభుత్వానికి ఉండాలని ప్రార్థనలు

### గార్మి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు మండల పరిధిలో దుబ్బ కాలువ గ్రామంలో ముస్లిం సోదరులు గర్మి షరీఫ్ పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా ముస్లింల మద్దతు ఉంటుందని ప్రత్యేక ప్రార్థనలు " ఫాతియా " దువా" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మూలాన షేక్ అప్సర్ భాష షేక్ చాంద్ పాషా హుస్సేన్ షరీఫ్ హబీబ్ ఇబ్రహీం అన్వర్ మెహెూన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరారు

### రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : కనుకుల గిద్ద గ్రామం కనుగంటి శ్రీనివాస్ మాతృమూర్తి సమ్మక్క రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆమె దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని సమ్మక్క ఆత్మ శాంతించాలని ప్రార్థిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ తెలిపారు ప్రామర్శించిన వారిలో రాష్ట్ర కోశాధికారి నలుబాల బిక్షపతి సీతా భద్రయ్య గండ్ల ప్రశాంతి ఏరుకొండ ప్రసాద్ మార్క లక్ష్మణ్ సాగర్ రవికుమార్ శ్రీనివాస్ సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు



## రిజిస్ట్రేషన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీవాణి

సరూర్ నగర్, వార్త మిర్రర్, నవంబర్ 22 : సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి చౌడి శివాలయం పరిధిలో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ పనులను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ బోర్డ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ పెట్టకూడదని ఆదేశించారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ వార్తా మిర్రర్: నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ పట్టణంలో 12 వ వార్డు కి చెందిన గుండెబోయిన శ్రీనివాస్ తండ్రి గుండెబోయిన మల్లయ్య రిటైర్డ్ అటెండెర్ పి ఆర్ డిపార్ట్మెంట్.మరియు నకిరేకల్ పట్టణంలోని 8వ వార్డు కి చెందిన పగడాల మహేందర్ రెడ్డి తండ్రి పగడాల లక్ష్మీ నరసింహ రెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో మరణించినారు. కావున ఈరోజు వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పుస్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## వైట్ హౌస్ టీ స్టాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల వార్తా మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల పట్టణంలో నూత నంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరే కల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అభినందించారు. తదనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించడం జరిగింది



## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి

టేకుమట్ల : వార్త మిర్రర్ : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సహకారంతో టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి(బి) గ్రామంలోనీ ముదిరాజ్ వాడలో జిల్లా పరిషత్ నిధులతో నూతన సిసి రోడ్లు పనులను టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సిసి రోడ్ల నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, పనులను త్వరగా పూర్తిచేయాలని జెడ్పిటిసి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ , సర్పంచ్ ,ఉప సర్పంచ్, గ్రామ వార్డ్ సభ్యులు , మండల ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మండల పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ ప్లేయర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : ఈనెల 26వ తేదీ నుండి పంజాబ్ లో జరిగే జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర జట్టు సభ్యులు మంగళవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జట్టు సభ్యులకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు. విజేతగా నిలిచి మన తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగరాజు యాదవ్, కొంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు ఎంబరి ఆంజనేయులు, దప్పు కిరణ్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, గాజులరామారం డివిజన్ బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శివ యాదవ్, వీజే జిమ్నాస్టిక్ అకాడమీ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### చెక్కుల పంపిణీ కార్యక్రమం

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ లోనిఉరుమడ్ల రోడ్ లోని య ఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన చెక్కుల పంపిణీకార్యక్రమంలో.. ముఖ్య అతిథిగా పాల్గొని, చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన..నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య 40మంది లబ్ధిదారులకు, 40 లక్షల నాలుగు వేల రూపాయలకు పైగా విలువ గల కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేదింటి ఆడబిడ్డల పెళ్లి భారం కాకూడదు అనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతీ పథకం వెనక ఓ మానవీయకోణం దాగిఉంది. అన్ని వర్గాల ప్రజల ముఖంలో ఆనందం చూడాలన్నదే,తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం.గత ప్రభుత్వాలు ఏనాడు పేదింటి ఆడబిడ్డల (పెళ్లికి) వివాహానికి సహాయం చేయలేదు. మహిళా సాధికారత మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ పథకం నిలిచింది. అమ్మవడి, కేసీఆర్ కిట్, పథకం అమలు చేయడం జరుగుతుంది. ఆడపడుచులు సగౌరవంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం.. మన తెలంగాణ సర్కారుకు ఎల్లప్పుడూ మీ అందరి దీవెనలు కావాలి అని అండగా నిలవాలని అన్నారు.పేదల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యం..అందరూ ఆత్మాభిమానంతో బ్రతకాలన్నదే వారి ఆకాంక్ష కేసీఆర్ ఈ రాష్ట్రమే తన కుటుంబం అన్న కోణంలో ఆలోచిస్తారు.అందుకే కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్,రైతు బంధు, రైతు భీమా,దళిత బంధు లాంటి పథకాలు వచ్చాయి.అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని అన్నారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలిఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ బాధితులకు,వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన.. నకిరేకల్ అభివృద్ధి ప్రదాత, స్థానిక శాసనసభ్యులు శ్చిరుమర్తి లింగయ్య 27 మంది లబ్ధిదారులకు 12 లక్షల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నకిరేకల్ ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి సీయమ్ ఆర్ పడ్ %ด% ఎల్ సి ఓ ల ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని అన్నారు సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రమాదంలో గాయపడి, ఇంటి వద్ద చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలోమండల ప్రజా ప్రతినిధులు, అదికారులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేక ఓటర్ నమోదు - 2023 అవగాహన కార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజక వర్గ స్థాయి లో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేక ఓటర్ నమోదు – 2023 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది తెరాస నుండి కె ఎల్ ఎన్ రెడ్డి, జెడ్ పి టి సి కొప్పుల సైదిరెడ్డి ,గుగులోతు కృష్ణా నాయక్ ,గుండా ఫణి కుమారి బీజేపీ నుండి ముస్కుల చంద్రారెడ్డి ,కాంగ్రెస్ నుండి త్రిపురం అంజన్ రెడ్డి ,గోపి గిరీష్ ,టీడీపీ నుండి ఎలక వెంకటేశ్వర్లు బి ఎస్ పి నుండి రాపోలు నవీన్ , సయ్యద్ హుస్సేన్ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుండి హుజూర్ నగర్ మండల అధ్యక్షులు నుండి సుతారి శ్రీనివాసరావు సిపిఎం నుండి పల్లె వెంకట్ రెడ్డి ,పాపనబోయిన హుస్సేన్ , ఇతర నాయకులు మరియు 07 మండలాల తహశీల్దార్,ఎలక్షన్ డిటి సీనియర్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది.



# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ రెవెన్యూ అధికారులతో కలిసి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు సర్వే నెంబర్ లలో నెలకొన్న రెగ్యులరైజేషన్ సమస్యలు, డబల్ బెడ్ రూం భూ నిర్వాసితులకు న్యాయం, పట్టాల మంజూరు, ఎన్ఓసిల జారీ తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ సర్వే నెంబర్ 101, 105 ప్రైవేట్ భూముల్లో డిఫెన్స్ జోక్యంపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా న్యాయం జరిగేలా చర్యలు, పంచశీల కాలనీ సర్వే నెంబర్ 348/2లో రిజిస్ట్రేషన్ సమస్య, ఎంఎన్ రెడ్డి నగర్ సర్వే నెంబర్ 91/1లోని 5 ఎకరాల స్థలం డినోటిఫికేషన్, గాజులరామారంలోని మహాదేవపురం సర్వే నెంబర్ 308/1, 329/4 నుండి 329/10 వరకు సెక్షన్ 22ఏ కింద నిషేధించబడటం వల్ల అనుమతులు లేక సమస్యలు, పద్మనగర్ సర్వే నెంబర్ 128/6, 128/8, 128/10, 128/11, 331/3 128/11 %ด% 331/3 డినోటిఫికేషన్, ఎన్ఓసీ జారీ, చెరుకుపల్లి కాలనీ సర్వే నెంబర్ 128/4 %ด% 128/5లలో ఎన్ఓసి జారీ, డిపోచంపల్లి సర్వే నెంబర్ 49లో రెగ్యులరైజేషన్ కొరకు ఎన్ఓసి జారీ, భౌరంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదే విధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్వే నెంబర్ లలో నెలకొన్న రెగ్యులరైజేశన్ సమస్యలు, 58,59 జీఓ కింద పట్టాల మంజూరు, ఎన్ఓసి జారీ ఇతరత్రా సమస్యల పరిష్కారానికి అవసరమైన సమగ్ర నివేదికను సిద్ధం చేసి తన దృష్టికి తీసుకురావాలని, ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మల్లయ్య, ఎమ్మార్వోలు సంజీవ రావు, పద్మప్రియ, సురేందర్, కమిషనర్లు వంశీకృష్ణ, రఘు, జీఎం సంతోష్, ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి జంట సర్కిళ్ల పరిధిలో ఉన్న ఎనిమిది డివిజన్ లు, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటిలు మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ టీఎస్ పీడీసీఎల్, జీహెచ్ఎంసీ ఎలక్ట్రిసిటీ విభాగాల అధికారులతో కలిసి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో అక్కడక్కడా నెలకొన్న చిన్నపాటి కరెంటు సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాల బదిలీ, కొత్త స్థంబాల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ లు, విద్యుత్ ద్వీపాల వంటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమయ్యే వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి తన దృష్టికి తీసుకువస్తే.. త్వరలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తానని అన్నారు. డిఈలు నర్సింహా రెడ్డి, చక్రవర్తి, శ్రీనాథ్ రెడ్డి, భిక్షపతి, రఘుపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కృషి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే కేపి వివేకానంద్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మీర్ పేట్ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్కెల కామేష్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు తో మంగళవారం సమావేశం నిర్వహించారు మీ సమావేశ ముఖ్య ఉద్దేశం పార్టీ భవిష్యత్త కార్యాచరణ ఎన్నిక ఏదైనా టిఆర్ఎస్ జండా ఎగరే విధంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి చేసిన అభివృద్ధి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రజలకు మరింత క్షుణ్ణంగా వివరించాలి ప్రజలతో మమేకమై నాయకులు కార్యకర్తలు యువకులు కలిసికట్టుగా పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు కరవర్గం సూచనలు స్వీకరించారు కార్పొరేషన్ లో పార్టీ పటిష్టంగా ఉన్నప్పటికీ కింది స్థాయి నుంచి పటిష్టానికి మరింత బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అధ్యక్షుడు కోరారు ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ కార్పొరేటర్ సిద్ధల లావణ్య కో ఆప్షన్ సభ్యులు కమిటీ సభ్యులు వివిధ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గుర్రాల శ్యామ్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దూలపల్లి,వార్త మిర్రర్ నవంబర్ 22 : ఈరోజు దూలపల్లి కి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గుర్రాల శ్యామ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్యామ్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని నగరగడ్డ తండాకు చెందిన రాత్లావత్ దేశ్య (60) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది స్థానిక ఫౌండేషన్ సభ్యుడు లాలు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి దేశ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి 5000/-రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లాలు నాయక్, పంతుల నాయక్, జైరాం నాయక్, సాల్య నాయక్, రమేష్ నాయక్ ఇతర స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజునీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ పత్య నాయక్ ఆధ్వర్యంలో మహేష్ పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పథ్య నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ యూత్ వింగ్ సోషల్ మీడియా కన్వీనర్ మహేష్ నేత బర్త్డే సెలబ్రేషన్ ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమార్, సీనియర్ నాయకులు ఉప్పల రాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, పూసలి సత్యం,యూత్ వింగ్ ప్రెసిడెంట్ వడ్డే, వెంకటేష్,పూసలి భాస్కర్,వరికుప్పల గణేష్,వడ్డేమోని శివ,మిఠాయిపల్లి రమేష్,లండం యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన కూలీలు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడటంతో అందులో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి అది చూసి చలించి పోయిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెంటనే ఆంబులెన్స్ తెప్పించి ఉస్మానియా ఆర్ ఎం ఓ మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అంబులెన్స్ లో హైదరాబాద్ కి పంపించడం జరిగింది

# చెక్ పవర్ పునరుద్ధరణ!

## డిండి పంచాయతీ కార్యదర్శి పై ఎంపీ ఓ కు ఫిర్యాదు!! డిండి సర్పంచి పై అవినీతి ఆరోపణలు ఏమాయే? !!!






దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ : డిండి మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ గా నూకం వెంకటేష్ ను కొనసాగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఉప సర్పంచ్ నూకం వెంకటేష్ మాట్లాడుతూ గత నెల సర్పంచ్ గ్రామ కార్యదర్శి గవర్నమెంట్ కు సంబంధించిన చెక్కులపై ఉపసర్పంచ్ సంతకాలు చేయడం లేదని ఆరోపణతో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. అట్టి చెక్కులను కార్యదర్శి తన వద్దనే ఉంచుకొని కావాలనే దురుద్దేశంతో సర్పంచి చెప్పిన విధంగా తనపై ఆరోపణలు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ చెక్ పవర్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి ఆదేశాలను సవాలు చేస్తూ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్ హైకోర్టుకు వెళ్లడంతో ఆరోపణలు అవాసమని తేలడంతో సోమవారం నాడు చెక్ పవర్ పునరుద్ధ పునరుద్ధరణ చేస్తూ యధావిధిగా డిండి ఉప సర్పంచ్ గా చెక్ పవర్ ను పునరుద్ధరించారు.

### డిండి పంచాయతీ కార్యదర్శి పై ఎంపీ ఓ కు ఫిర్యాదు

డిండి గ్రామపంచాయతీ కార్యదర్శి పై గ్రామ ఉపసర్పంచ్ నూకం వెంకటేష్ ఎంపీ ఓ కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ గ్రామ కార్యదర్శి కుమ్మక్కై గ్రామంలో ఎలాంటి తీర్మానాలు లేకుండా పనులు చేపడుతూ అందులో గ్రామ ప్రజలను గాని ఉపసర్పంచ్ గాని పిలవకుండా గ్రామ సభలు నిర్వహించకుండా ఇష్టారంగా వ్యవహరిస్తున్నాడని అలాగే తనను అవమానపరుస్తున్నాడని, అంతేకాకుండా గ్రామములో ఉన్నటువంటి ఖాళీ స్థలాలకు ప్రభుత్వ భూములకు ఆన్లైన్లో పాత తేదీలలో పేర్లు నమోదు చేసి ,ధృవీకరణ పత్రాలు ఇస్తూ గ్రామ ప్రజల వద్ద భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన అన్నారు. ఇట్టి విషయమై కార్యదర్శి పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు,

### డిండి సర్పంచి పై అవినీతి ఆరోపణలు ఏమాయే?

గత రెండు నెలల క్రితం అవినీతి ఆరోపణలు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు పంచాయతీరాజ్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో అట్టి ఫిర్యాదు స్వీకరించిన కలెక్టర్ ఆదేశాలను సారం సర్పంచ్ అవినీతి ఆరోపణలు పై డిఎల్పిఓ నల్గొండ సభ్యుల బృందంతో విచారణ జరిపి నేటికీ రెండు నెలలు కావస్తున్నా గాని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు, సర్పంచి అవినీతి డబ్బుతో కార్యదర్శి తో కుమ్మక్కై అధికారులను మేనేజ్ చేసుకుంటూ విచారణకు సంబంధించిన ఫైలను తొక్కి పెడుతున్నాడని, అవినీతిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కావాలని ఉప సర్పంచ్ పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు, ఇట్టి విషయమై నిష్పత్తిపాతంగా కలెక్టర్, డిపిఓ స్పందించి గ్రామంలో జరిగిన పనులపై విచారణ జరిపి అవినీతి ఆరోపణలకు పాల్పడిన సర్పంచి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆయన పై అధికారులను కోరారు ,

# నవంబర్ 25న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే పార్లమెంట్ మార్చ్ ని జయప్రదం చేయండి

### ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్



దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ : దేవరకొండ స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో మంగళవారం నాడు సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్ మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం 10ం2ం3కి బదులుగా 5ం3ం3ం4 నూతన జాతీయ విద్యావిధానం తీసుకువచ్చి విద్యను ప్రయివేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారు.యువతకు స్ఫూర్తి అయిన భగత్ సింగ్, అంబేద్కర్,పెరియార్, నారాయణగురు వంటి వారి జీవిత చరిత్రలను పాఠ్య%శీ%శాల నుంచి తొలగించి బ్రిటిష్ వారికీ తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదడులో మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యార్థులపై మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత 8 సంవత్సరాల కాలంలో ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి లాంటి 36 ప్రీమియర్ విద్యాసంస్థలను వివిధ రాష్ట్రాలలో నెలకొల్పిన, తెలంగాణాలో ఒక్క విద్యాసంస్థను కూడా నెలకొల్పలేదని, విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు ఇప్పటికి నోచుకోలేదని జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలనీ చట్టం చెపుతున్న ఏర్పాటు చేయలేదని ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమల ఏర్పాటును మోడీ ప్రభుత్వం విస్మరిస్తున్నది. ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ బిల్లును తీసుకు రావాలని నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయీకరణ కుట్రలను తిప్పికొట్టడానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యావిధానం 2020 బిల్లును రద్దు చేయాలనీ తదితర సమస్యల సాధనకై ఛలో పార్లమెంట్ మార్చ్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నేనవాత్ అజయ్,పల్లె ఆంజనేయులు,కడారి హరీష్, సాయి, మహేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### యుఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి మూనవత్ కోటేషన్ నాయక్



దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ : పరీక్షల ఫీజుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి మునవత్ కొటేశ్ నాయక్ ఇంటర్మీడియట్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు మంగళవారం నాడు పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ దాదాపు 5 నెలలు గడిచినా తర్వాత కళాశాలలకు అనుమతి రావడంతో పరీక్షల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇంటర్ మీడియట్ ప్రైవేట్ కళాశాలలతో కుమ్మక్కై ఫీజులు వసూలు చేస్తున్నారని పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోకుండా ఉండడంతో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఆడింది ఆటపాడింది పాట అన్న మాదిరిగా వ్యవహరిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల జీవితాలతోటి చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమావత్ జగన్ నేనావాత్ సంతోష్ ఎన్ రమేష్ ఆర్ గణేష్ యం రమేష్ తదతరులు పాల్గొన్నారు



## పెన్షనర్స్ భవన నిర్మాణంనకు విరాళం

దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ అసంపూర్తిగా ఉన్న పెన్షనర్స్ భవన నిర్మాణమునకు తన వంతు సహకారంగా మంగళ వారం నాడు జరిగిన సమావేశంలో ఎమ్.లక్ష్మనాచారి రిటైర్డ్ మెకానిక కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్యలకు 10,116 చందా విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా అంకం చంద్రమౌళి మాట్లాడుతూ చారి ఆర్థిక సహాయమును వెలకట్టలేనిది. భవన నిర్మాణమును దాతల సహకారంతో త్వరలో పూర్తి చేయగలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, కార్యనిర్వాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,జిల్లా కౌన్సిలర్ వనం బుచ్చయ్య,అస్సం పాందరయ్య కర్నాటి సత్యనారాయణ, పురుషోత్తం, అంకూరి సుగుణయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ సర్కారుపై పోరాటానికి సిద్ధం కావాలి: తీగల సాగర్

### జిల్లాలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలి: నంద్యాల నర్సింహారెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్ : కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాలతో రైతులు దివాళా తీస్తున్నారని,రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వాలు ఖర్చులను రెట్టింపు చేస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పద్మశ్రీ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు మేక జగన్ రెడ్డి అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా రైతుసంఘం ద్వితీయ మహాసభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తీగల సాగర్ మాట్లాడుతూ దేశంలో సంపన్నులకు 11 లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసిన మోడీ సర్కార్ 16 కోట్ల మంది రైతులకు 8 లక్షల రూపాయలు రుణాలు అందించలేకపోతుందని విమర్శించారు.దేశానికి అన్నంపెట్టే రైతన్నలను యాచకులుగా మారుస్తున్నారని మండి పడ్డారు.రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతులకు ఉరితాడు వేసి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రను తిప్పికొట్టాలన్నారు.పండించిన పంటకు కనీస మద్దతుదరకు పార్లమెంటులో గ్యారంటీ చట్టం అమలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో పేరుకుపోయిన రైతాంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు.బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు కొనివ్వాలని డిమాండ్ చేశారు.చిన్న నీటి వనరులైన పిలాయిపల్లి,ధర్మారెడ్డి,బునాదిగాని కాల్వలో భూములుకోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు. పోడు భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, నాయకులు మంగ శ్రీనివాస్, చీరిక అలువేలు,బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, గంగాదేవి సైదులు,గునుగుంట్ల శ్రీనివాస్, బోయిని ఆనంద్, గూడూరు అంజిరెడ్డి, కందటి సత్తిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినిత పత్రం అందజేసిన భూములు నష్టపోయిన రైతులు

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 22 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చెర్కూర్ గ్రామ పంచాయతీల కె ఎల్ ఐ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులు ఈ రోజు ఎమ్మెల్సీ ని కలిసి తమ భూములకు నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో భూములను కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు




## ఢిల్లీ లోని జంతర్ మంతర్ ధర్నాకి తరలిన తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) నాయకులు

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 22 : కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు – 2022 కు వ్యతిరేకంగా 23 లో తేదీ నాడు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి తెలంగాణ నుండి విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి–2871) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జి.నాగరాజ్ ఆధ్వర్యంలో తరిలారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు పి.మురళి, అడిషనల్ జనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎదునూరి.రమేష్, యం.అనిల్, వై.పభాకర్,జి.మాణిక్ రెడ్డి,జి.గుర్నాథ్ రెడ్డి, వెంకటేష్,విజయ్,లెంకల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాదిగల కార్తీకమాస వనభోజన కార్యక్రమం విజయవంతం చేద్దాం: రాసమళ్ళ యాదగిరి




కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 22 : కార్తీక మాస చివరి రోజు బుధ వారం కుత్బుల్లాపూర్ మాదిగ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగల వన భోజన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంఆర్పీఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు రాసమళ్ళ యాదగిరి ఒక ప్రకటన లో తెలిపారు, బుధవారం 12 గంటలకు సూరారం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవవన్ లో జరిగే కార్యక్రమానికి మాదిగ మేధావులు, ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, ఉద్యోగ స్తులు అధిక సంఖ్య లో హాజరు కావాలని ఆయన కోరారు, నియోజకవర్గ వ్యాప్తంగా వున్న మాదిగలను ఐక్యం చేసి సంగటితంగా హక్కుల సాధనకు ఉద్యమించేలా దశ దిశ చూపేలా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.



## రాజ్య లక్ష్మి నగర్ లో గాంధీ విగ్రహన్ని ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

సూరారం కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 22 : మంగళవారం సూరారం కాలనీ పరిధిలోని రాజ్య లక్ష్మి నగర్ లో విగ్రహ దాతలు అంజయ్య మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన స్థానికులకు ధన్యవాదాలు తెలిపిన సురేష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణ రెడ్డి, సాయి రెడ్డి, అంజయ్య నరేందర్ రెడ్డి, ఎల్లయ్య, సంగారెడ్డి, శ్రీను, సత్తి రెడ్డి, రాములు,గోపాల్, రాజు, కృష్ణ వేణి, పద్మ, రాజు ,ఆల్, వెంకటేష్, పర్వతలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీసీ సంఘం నాయకుని జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్తీక్ గౌడ్ విచ్చేసి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్వి యాదయ్య,బీసీ సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ,పందుల కార్తిక్,భాను, ఉప్పల నాగరాజు,అందే నరేష్, బైకని నరేందర్, బద్దుల యాదగిరి,కొండ నవీన్, దుబ్బాక నవీన్,మాదగోని గిరి,బొంగు మధు,పాలకుర్లా సాయి,శివ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : గ్రామ పంచాయతీలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారని ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పార్టీ కి సంబంధించి ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నారని ఎంపీడీవో కి వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ తక్షణమే గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం బిజెపి పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొన్ రెడ్డీ నర్సింహ,ఉప సర్పంచ్ ఉప్పర గోని సంజీవ,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,గూడూరి ఇంద్రసేనారెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షుడు బద్దం గిరి,ఏల నరసింహ,ఉప్పల వెంకటేష్,గొల్లూరి బిక్షపతి, గునిగంటి రాజు,ఉప్పల నాగరాజు,చిలువేరు శ్రీను, జెట్టి కృష్ణ, బద్దం నరేష్, భూపని పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## శివ భక్త మార్కండేయ ఆలయంలో కార్తీకమాస వనభోజనాలు



భువనగిరి,నవంబర్22 , వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ హూస్నేనాబాద్ శివారులో గల శివ భక్త మార్కండేయ స్వామి దేవాల యంలో కార్తీక మాసం చివరి రోజు మంగళవారం భు వనగిరి పట్టణ పద్మశాలి నాయకుల ఆధ్వర్యంలో ఆది శివునికి , మార్కండేయ స్వామికి , గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు పాలు పండ్లు సమర్పి ంచారు. అనంతరం ఆలయ ఆవరణలో వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ , పరిసర ప్రాంత పద్మశాలి నాయకులు , అయ్యప్ప స్వాములకు ప్రత్యేక భోజన వసతి కల్పించడంతో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకొని భోజనాలు చేశారు. అయితే ఈ కార్యక్రమం భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించడం మొదటిసారి కావడం చాలా సంతోషంగా ఉందని పలువురు పద్మశాలి నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమానికి హాజ రైన వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసిన పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు , మార్కండేయ స్వామి ఆలయ చైర్మన్ చుంచు నాగభూషణం , ప్రస్తుత పట్టణ అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు రక్తదాన అవగాహన సదస్సు



చౌటుప్పల్ వార్త మిర్రర్: రక్తదానమనేది ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానంపై అవగాహన పెంచుదాం అవసరమైనవారికి సమయానికి రక్తం అందుబాటులో వుండేలా చూద్దామనీ ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ చైర్మన్ మురళి బొదుల తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నీ నలంద డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ చైర్మన్ మురళి బోదుల ఆధ్వర్యంలో రక్త దాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నివ్య హాస్పటల్ డాక్టర్ లోకేష్ విచ్చేసి రక్తదానం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. డాక్టర్ లోకేష్‌ను కళాశాల అధ్యాపకులు కట్టెల లింగాస్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నివ్య హాస్పిటల్ MD మల్లేష్ (మణికంఠ మెడికల్) ఇట్టి కార్యక్రమానికి ప్రోత్సాహకంగా వారి హాస్పిటల్ లో ఉచితంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వైద్యులు లోకేష్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడంద్వారా ఇతరుల ప్రాణం కాపాడడమంటే మానవాళికి సేవ చేసనట్టేనని,ఒక ఆరోగ్యమైన వ్యక్తి తనకు 65 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకూ రక్తాన్ని దానం చేయవచ్చని, ప్రతి మనిషి మూడు నెలలకు ఒకసారి అంటే సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివ, రిజ్వా, నాగరాజు, రాజేష్, కసిం, చరణ్, సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్‌గౌడ్



రంగారెడ్డి రూరల్, వార్తామిర్రర్ : చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ రోడ్ నెంబర్ 4 లోని శ్రీశ్రీశ్రీ అమరలింగేశ్వర స్వామి సహితా లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం వద్ద జరిగిన సహస్ర దీపాలంకరణ కార్యక్రమానికి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సహస్ర దీపాలంకరణలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ చైర్మన్ ముజకరి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్న కూట మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముజకరి భాస్కర్,దీపక్ మురళి,దినేష్,వీర నారాయణ విజయ్ రంగ లక్ష్మణ్ వీరేష్ జగదీష్ విజయరంగ, శ్రీనివాస్ దండు నిరంజన్ చిన్నాగౌడ్ కృష్ణమూర్తి కృష్ణయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం



చౌటుప్పల్ వార్త మిర్రర్: శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో 11 వరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండా సాయిగౌడ్ వసుంధర దంపతులు వారి పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. వారికి అష్ట అయిశ్వర్యాలు,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పస్వామి ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ్మ, మహేష్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చోప్వాజు మల్లేష్ చారి, ఐతగొని శ్రీను, దేశగోని రాజు, జోర్కా నగేష్, అల్లి కృష్ణ, మారగొని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగురి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనీల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ పాల్గొన్నారు.

## 52 ఏండ్ల అంధ కూలీ గ్రూప్ 2 పాస్!



చెన్నై, నవంబర్ 22: సరైన వయస్సు, కావాల్సినంత సమయం, అన్ని వనరులున్నా కొందరు ఏమీ సాధించలేకపోతారు. కానీ, అసలే కంటిచూపులోపం.. 52 ఏండ్ల వయసు..కూలి చేయనిదే పొట్టగడవని స్థితిలో ఓ వ్యక్తి తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 2 పాసై అందరినీ ఆశ్చర్యపరిచాడు. సాధించాలనే కసి మనలో ఉంటే ఏదీ అడ్డంకి కాదని నిరూపించాడు రవిచంద్రన్. ఆయనది తంజావూరు జిల్లాలోని అళివైకల్ గ్రామం. 1990లో బీఎస్సీ మ్యాథ్స్‌లో డిగ్రీ పూర్తిచేశాడు. ప్రస్తుతం కుటుంబాన్ని పోషించేందుకు ఉపాధిహామీ పనులకు వెళ్తున్నాడు. టీఎన్‌పీఎస్సీ జారీచేసిన గ్రూప్ 2 పోస్టులకు దరఖాస్తు చేసుకున్నాడు. తోటికూలీ పద్మావతి (65)తో కలిసి పొలం వద్దే ప్రిపరేషన్ కొనసాగించాడు. పద్మావతి గట్టిగా చదువుతుంటే రవిచంద్రన్ పాఠాలను విని ఆకళింపు చేసుకునేవాడు. మే 21న గ్రూప్ 2 ప్రిలిమినరీ



## వికలాంగుల సంక్షేమమే మన ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

కోరుట్ల వార్త మిర్రర్ 22 : కోరుట్లపట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంజూరు కాబడిన ట్రై సైకిల్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, ఇప్పటికే ప్రతీ వికలాం గునికి 3,000 పెన్షన్ ను మన ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్నారని.వారి అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన తెలియచేసారు.



## ఎన్. ఎన్. వెల్ఫర్ సొసైటీ

కోరుట్ల వార్త మిర్రర్ 22 : కోరుట్ల పట్టణానికి చెందిన ముస్లిం నిరుపేద అమ్మాయి వివాహానికి అవసరమయ్యే 75కిలోల బియ్యాన్ని ఎన్.ఎన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎ.ఎ అక్రమ్ అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండి.మోసిన్, ఎండి.అబీద్, ఎండి. అబుజార్, ఎండి.సల్మాన్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా MLC కృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి నవంబర్ 22, వార్త మిర్రర్ : ఈ రోజు స్థానిక MLC కృష్ణ రెడ్డి గారి నివాసం వద్ద వాడపర్తి సర్పంచ్ ఎలమినేటి కృష్ణ రెడ్డి గారి ఆధ్వర్యంలో MLC జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు కృష్ణ రెడ్డి జన హృదయ నేత జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్. బాలేశ్వర్. వాడిచార్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి: పగిళ్ళ మోహన్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ పార్టీ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నర్సింహ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 7,16,20 వార్డులలో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,ఉడుత రామలింగం,బద్దుల సుధాకర్,రహమాన్,దాసరి యాదయ్య, ఉబ్బు సుదర్శన్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038